# యేసు క్రీస్తు మరియు అన్యులు

## Jesus Christ and the Gentiles

**పాఠ్యోద్దేశము :** క్రీస్తునందు విశ్వాసము ద్వారా అన్యులు దేవునితో ఎలా ఐక్యపరచగలరు అనునది తెలియజేయుట.

**లేఖనములు :** రోమా 1:1-7; అపో. కార్య. 26:17,18; ఎఫెసీ. 2:11,12; గలతీ. 3:26-29; రోమా 11:13; కొలొస్స. 1:25-27.

## ఉపోద్ఘాతము

**పద నిర్వచనాలు:**

**ఇశ్రాయేలు** : అనగా దేవునితో పరిపాలించుట. యాకోబు పేరు ఇశ్రాయేలుగా మార్చబడెను. కానాను దేశము 12 రాష్ట్రములుగా భాగింపబడి ఇశ్రాయేలుగా పిలువ బడెను. సొలొమోను మరణము తరువాత ఇశ్రాయేలు విభాగమాయెను. పది గోత్రములు ఇశ్రాయేలుగా గుర్తింపబడెను. ఆ తరువాత వారు అష్షూరీయుల చేత చెరలోనికి తీసుకొనిపోబడిరి. చివరిగా పది గోత్రముల వారి భూభాగము సమరయ మరియు గలిలయగా తెలుపబడినది. బెన్యామీను గోత్రము యూదాతో కలిసెను, వారు యూదా గోత్రముగా మారిరి.

**అన్యుడు** : ఈ పదము గ్రీకు పదము నుండి తర్జుమా చేయబడినది. దానిలో నుండి ఇంగ్లీషు పదము "ethnic" వచ్చినది. ethnic అనగా జాతులు (nations). అబ్రాహాము, ఇస్సాకు మరియు యాకోబులకు దేవుడిచ్చిన వాగ్దానముల ఆధారముగా ఇశ్రాయేలు వారు దేవుని ప్రజలైయుండిరి. ఇశ్రాయేలుకు సంబంధించినవారు కాక మిగిలిన ప్రజలందరూ అన్యజాతి వారైయున్నారు; కాబట్టి వారు అన్యులని పిలువబడిరి.

**యూదుడు** : యెహూదీము, పాత నిబంధనలో ఈ పదము రెండు గోత్రముల ప్రజలను సూచించును, వారు యూదా మరియు బెన్యామీను. బైబిలులో మొదటిగా 2 రాజులు 16:6లో ఇది కన్పిస్తుంది. యూదావారు బబులోను చెరలో ఉన్నప్పుడు మరియు యెరూషలేముకు వారు తిరిగివచ్చినప్పుడు కూడా యూదులుగానే పరిగణింప బడిరి.

క్రొత్తనిబంధనలో యూదులు అను పదము యెహోవా దేవునియందు నమ్మిక యుంచు రెండు గోత్ర ప్రజలకు సూచించబడెను. అన్యులనగా విగ్రహములను ఆరాధించువారు. దేవుని మనస్సులో ధర్మశాస్త్రము యొక్క విధులను పాటించి విశ్వాసము చేత నడుచువాడే నిజమైన యూదుడు. ఇది అన్య దేశములకు సహితం వర్తిస్తుంది. రోమా 2:25-29 చదువుము. దేవుని పిల్లలైయుండు నిమిత్తము ప్రజలందరూ సృష్టింపబడి యుండగా, అబ్రాహాముకివ్వబడిన వాగ్దానముల యందు అన్యులు చేర్చబడిరి. ఈ వాగ్దానము దేవుని ప్రవక్తల చేత పలుకబడినది. యేసుక్రీస్తు ద్వారా అన్యులు దేవుని కరుణా లక్ష్యములుగా మారిరి. రోమా 9:22-26 ను చూడుము.

అబ్రాహాముకు దేవుడిచ్చిన వాగ్దానముల యందు విశ్వాసముంచినవారే నిజమైన యూదులు లేదా ఆత్మీయ ఇశ్రాయేలు. అంటే దేవుని చేత పరిపాలించబడినవారు. రోమా 9:6-8 చదువుము. దేవుని ఇశ్రాయేలు నేటికిని విశ్వాసము చేత క్రీస్తునందు ఉంటున్నారు. అన్ని దేశముల వారు ప్రవేశించుటకు ఆహ్వానింపబడిరి. "ఈ పద్ధతి చొప్పున నడుచుకొను వారికందరికి, అనగా దేవుని ఇశ్రాయేలునకు సమాధానమును కృపయు కలుగును గాక." (గలతీ. 6:16).

## పాఠము

ఇశ్రాయేలులో కాకుండా వేరే వంశములో జన్మించిన ప్రజలే అన్యులైయున్నారు. వారు మన ప్రభువైన యేసుక్రీస్తునందు ఆనందించుటకు అనేక కారణములను కలిగి యున్నారు. క్రీస్తు ఈ లోకములోనికి రాకముందు అన్యుల పరిస్థితి ఎలా ఉండెనో ఇక్కడ ఉన్నది.

*కాబట్టి మునుపు శరీర విషయములలో అన్య జనులైయుండి, శరీరమందు చేతితో చేయబడిన సున్నతిగలవారు అనబడిన వారిచేత సున్నతిలేనివారనబడిన మీరు ఆ కాలమందు ఇశ్రాయేలుతో సహపౌరులు కాక, పరదేశులును, వాగ్దాన నిబంధనలు లేని పరజనులును, నిరీక్షణలేని వారును, లోకమందు దేవుడు లేని వారునైయుండి, క్రీస్తుకు దూరస్థులైయుంటిరని మీరు జ్ఞాపకము చేసికొనుడి.*
*ఎఫెసీ. 2:11,12.*

అన్యులకు దేవుని సువార్తను ప్రకటించుటకు అపొస్తలుడైన పౌలు ఆదేశించ బడెను.

*అన్యజనులగు మీతో నేను మాటలాడు చున్నాను. నేను అన్యజనులకు అపొస్తలుడనై యున్నాను. గనుక ఏ విధమునైనను నా రక్త సంబంధులకు రోషము పుట్టించి, వారిలో కొందరినైనను రక్షింపవలెనని నా పరిచర్యను ఘనపరచుచున్నాను.* *రోమా 11:13.*

పౌలు ప్రకటిస్తున్న దాని విషయమై రాజైన అగ్రిప్ప ప్రశ్నించినప్పుడు క్రీస్తు అతడ్ని అన్యుల యొద్దకు పంపించుచున్నాడని చెప్పెను:

*వారు చీకటిలోనుండి వెలుగులోనికిని సాతాను అధికారమునుండి దేవుని వైపునకును తిరిగి, నాయందలి విశ్వాసము చేత పాపక్షమాపణను, పరిశుద్ధపరచబడినవారిలో స్వాస్థ్యమును పొందునట్లు వారి కన్నులు తెరచుటకై నేను నిన్ను వారి యొద్దకు పంపెదనని చెప్పెను. అపొ. కార్య. 26:17,18.*

రోమాలో పౌలు పత్రిక యొక్క గ్రహీతలైన కొంతమంది సంఘ సభ్యులు మొదట అన్యులుగా గుర్తింపబడిరి.

*ఆయన నామము నిమిత్తము సమస్త జనులు విశ్వాసమునకు విధేయులగునట్లు ఈయన ద్వారా మేము కృపను అపొస్తలత్వమును పొందితిమి. మీరును వారిలో ఉన్నవారై యేసుక్రీస్తు వారుగా ఉండుటకు పిలువబడి యున్నారు.* *రోమా 1:5-7.*

అన్యులైనవారు భయంకరమైన స్థితిలో యుండిరి ఎందుకంటే పౌలు ప్రకటించు టకు పిలుపును పొందుకొన్న సమయములో, అన్యులు ఇశ్రాయేలీయులతో ఆశీర్వదింప బడలేదు. చరిత్రలో ప్రజలు దుష్టులైనందున దేవుడు వారినందరిని జలప్రళయము చేత నాశనము చేసిన సమయము ఒకటి ఉన్నది. కాని నోవహు మరియు అతని కుటుంబము వారి విశ్వాసమును బట్టి దేవుని ఉగ్రత నుండి రక్షింప బడిరి (హెబ్రీ. 11:7). జలప్రళయము తరువాత ప్రజలు మరలా మరింత దుష్టులుగా మారెను. కాని అప్పుడు దేవుడు గతంలో నాశనం చేసినట్లు దుష్టులను నాశనము చేయలేదు. చెడు ప్రజలు మధ్యలో ఆయన విశ్వాసప్రజలను ఆశీర్వదించిన మార్గములో ఒక వ్యత్యాసమును చేసెను. ఆ చెడ్డ ప్రజలు ఆన్యులుగా తెలుపబడెను. ఈ రెండవ సంఘటన అబ్రాహాము జీవితకాలములో జరిగెను.

అబ్రాహాము దేవునిపట్ల చాలా నమ్మకము కలిగిన వాడైయుండెను. కాని చాలామంది ఇతరులు విగ్రహములను ఆరాధించి చెడు చేయుట ప్రారంభించెను అంటే నోవహు దినములవలెనే జరిగెను. దేవుడు ఈ క్రింది వాగ్దానము అబ్రాహామునకు చేసెను అది అతడ్ని దుష్టత్వము నుండి ప్రత్యేకపరచెను.

*నిన్ను గొప్ప జనముగా చేసి నిన్ను ఆశీర్వదించి నీ నామమును గొప్పచేయుదును, నీవు ఆశీర్వాదముగా నుందువు నిన్ను ఆశీర్వదించువారిని ఆశీర్వదించెదను; నిన్ను దూషించువాని శపించెదను; భూమి యొక్క సమస్త వంశములు నీయందు ఆశీర్వదించబడునని... ఆది. 12:2,3.*

అబ్రాహాము మొదటి యూదుడు అని చెప్పవచ్చు. అబ్రాహామును ఆశీర్వదించిన వారిని దేవుడు ఆశీర్వదించెదనని మరియు అతడ్ని శపించినవారిని శపించెదనని చెప్పి యుండుటను గమనించుము. ఇది ఖచ్చితముగా మనుష్యులందరి మధ్యలో అతడికి అనుకూలమైన స్థితిని ఇచ్చెను. పైనున్న వాక్యభాగములో చివరి భాగమును గమనించుము ఎందుకంటే అది అన్యులైన వారికి ఒక శుభవార్తయైయున్నది. "భూమి యొక్క సమస్తవంశములు నీయందు ఆశీర్వదించబడును." అన్ని వంశములు (అన్యులు) ఒక రోజున ఆశీర్వదించబడునట్లుగా దేవుడు అబ్రాహామునకు కొన్ని వాగ్దానములిచ్చెను. ఆయన నీయందు అను పదమును వాడెను. అంటే అబ్రాహాము సంతానము ద్వారా ఇవ్వబడిన వాగ్దానములు అన్యులకు చేరును అని అర్థమవుతుంది.

పౌలు గలతీయులకు వ్రాసిన పత్రికలో అతడు ఇలా అన్నాడు, "అబ్రాహాము నకును అతని సంతానమునకును వాగ్దానములు చేయబడెను; ఆయన అనేకులను గూర్చి అన్నట్టు - సంతానములకును అని చెప్పక ఒకని గూర్చి అన్నట్టే - నీ సంతానమునకును అనెను; ఆ సంతానము క్రీస్తు." గలతీ. 3:16. మరొక మాటలో ఈ వాగ్దానములు అబ్రాహాము యొక్క కొంతమంది పిల్లల్లో నెరవేర్చబడి యుండుటకు కాదు కాని యేసుక్రీస్తు ద్వారా నెరవేర్చబడును. శరీర రూపముగా యేసు, అబ్రాహాము సంతానమైయుండెను (మత్తయి 1:1). అన్యుల కొరకు అబ్రాహామునకిచ్చిన వాగ్దానము "విశ్వాసము యొక్క నీతి" ద్వారా మాత్రమే కాని మోషే ధర్మశాస్త్రము ద్వారా కాదు.

అబ్రాహాము లోకము యొక్క వారసుడవునని దేవుడు వాగ్దానము చేసెను; "నిన్ను అనేక జనములకు తండ్రినిగా నియమించితిని" పాపుల విశ్వాసము బాప్తిస్మములో క్రీస్తును ధరించుటకు వారిని నడిపించునపుడు అబ్రాహాము వారి తండ్రియగును. విశ్వాసము యొక్క నీతి ద్వారా పరిశుద్ధాత్మ కూడా అన్యులకు వాగ్దానము చేయబడెను.

*అతడు లోకమునకు వారసుడగును వాగ్దానము అబ్రాహామునకైనను అతని సంతానము నకైనను ధర్మశాస్త్రమూలముగా కలుగలేదు గాని విశ్వాసము వలననైన నీతి మూలము గానే కలిగెను. రోమా.4:13.*

*ఆత్మను గూర్చిన వాగ్దానము విశ్వాసము వలన మనకు లభించునట్లు, అబ్రాహాము పొందిన ఆశీర్వచనము క్రీస్తు యేసు ద్వారా అన్యజనులకు కలుగుటకై, క్రీస్తు మనకోసము శాపమై మనలను ధర్మశాస్త్రము యొక్క శాపమునుండి విమోచించెను. గలతీ. 3:13,14.*

*క్రీస్తులోనికి బాప్తిస్మము పొందిన మీరందరు క్రీస్తును ధరించుకొనియున్నారు. గలతీ. 3:27.*

*మీరు క్రీస్తు సంబంధులైతే ఆ పక్షమందు అబ్రాహాము యొక్క సంతానమైయుండి వాగ్దానప్రకారము వారసులైయున్నారు. గలతీ. 3:29.*

వందలకొలది సంవత్సరాలుగా అన్యుల కొరకు దేవుని ప్రణాళిక ఒక గొప్ప మర్మముగానున్నది, కాని ఆ మర్మము "క్రీస్తునందు" బయలు పరచబడెను.

*దేవుని వాక్యమును, అనగా యుగములలోను తరములలోను మరుగుచేయబడి యున్న మర్మమును సంపూర్ణముగా ప్రకటించుటకు, మీ నిమిత్తము నాకు అప్పగింప బడిన దేవుని యేర్పాటుప్రకారము, నేను ఆ సంఘమునకు పరిచారకుడనైతిని. అన్యజనులలో ఈ మర్మము యొక్క మహిమైశ్వర్యము ఎట్టిదో అది, అనగా మీ యందున్న క్రీస్తు, మహిమ నిరీక్షణయై యున్నాడనుసంగతిని దేవుడు తన పరిశుద్ధులకు తెలియపరచగోరి యిప్పుడు ఆ మర్మమును వారికి బయలుపరచెను. కొలొస్స. 1:26, 27.*

ఇప్పుడు అన్యులకు దేవుని క్రొత్తనిబంధన ఇవ్వబడియున్నది. విశ్వాసమునకు విధేయతలో, అన్యులు ఇప్పుడు క్రీస్తును ధరించుకొని ఆయన సారూప్యమును పొందగలరు (రోమా 8:29). భౌతిక శరీరములను విడిచిపెట్టిన తరువాత దేవునితో కొనసాగగలిగే జీవితమును యూదులు మరియు అన్యులు వాగ్దానముగా పొందుకొని యున్నారు (రోమా 1:16).

## చర్చకోసం ప్రశ్నలు

1. అన్యుడు అను పదమునకు అర్థమేమిటి?
2. క్రీస్తు రాకముందు యూదుడు మరియు అన్యుడు అను వీరి మధ్య దేవుడు ఒక వ్యత్యాసమును చేయుటకు కారణమేమిటి?

3. యూదులుగా తెలుపబడిన వారు ఎవరు?
4. అన్ని వంశములకు తండ్రి ఎవరు?
5. ఒక అన్యుడు అబ్రాహాము యొక్క కుమారునిగా ఎలా మార్చబడగలడు?
6. అపొస్తలుడైన పౌలు పరిచర్యను వివరించుము?
7. దేవుడు అన్యులకు "జీవార్థమైన మారుమనస్సు" అనుగ్రహింపక మునుపు వారికున్న పరిస్థితిని వివరించుము. అపొ. కార్య. 11:18.
8. అన్యుని యొక్క మర్మము ఇప్పుడు ఎలా పరిష్కరించడినది?